# 11th Round of Foreign Office Consultations between India and South Africa

August 03, 2022

# భారత్ మరియు దక్షిణాఫ్రికా మధ్య 11వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

ఆగస్ట్ 03, 2022

1. భారత్-దక్షిణాఫ్రికా మధ్య 11వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు 2022 ఆగస్ట్ 3న న్యూఢిల్లీలో జరిగాయి. విదేశీ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి (తూర్పు & దక్షిణాఫ్రికా) శ్రీ పునీత్ ఆర్. కుండల్, రిపబ్లిక్ ఆఫ్ సౌతాఫ్రికా అంతర్జాతీయ సంబంధాలు అలాగే సహకార విభాగం తాత్కాలిక డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఆసియా మరియు మధ్యప్రాచ్యం) Ms. నీతోంబిజోద్వా మిసుతుకాజీ లాలీ ఈ సమావేశాలకు సహాధ్యక్షత వహించారు.

2. రాజకీయ సమావేశాలు, రక్షణ, ఆర్థిక మరియు వాణిజ్య అంశాలు, దౌత్యపరమైన అంశాలు, వ్యవసాయం, ఆరోగ్యం, ఇంధనం అలాగే ఖనిజాలు, మానవ వనరుల అభివృద్ధి, కళలు, సంస్కృతి, క్రీడలు ఇంకా భారత్‌లో మళ్లీ ప్రవేశపెట్టడం కోసం దక్షిణాఫ్రికా నుంచి చీతాలను దిగుమతి చేసుకోవడం తదితర విషయాల్లో ద్వైపాక్షిక సంబంధాలను ఇరు పక్షాలు సమీక్షించాయి. ప్రస్తుతం చర్చల దశలో ఉన్న అవగాహన ఒప్పందాలు (ఎంవోయూ) / ఒప్పందాల పరిస్థితిని కూడా రెండు పక్షాలు సమీక్షించాయి. ఇరు దేశాలకు పరస్పరం ప్రయోజనకరంగా ఉండేలా వాటిని ఖరారు చేసుకోవడాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఏర్పడి 30 ఏళ్లు కావొస్తున్న సందర్భాన్ని ఇటు భారత్ అటు దక్షిణాఫ్రికాలో సాంస్కృతిక అలాగే క్రీడా కార్యక్రమాలు, ఇతరత్రా కార్యక్రమాల రూపంలో సముచితమైన విధంగా వేడుకగా నిర్వహించాలని నిర్ణయించారు.

3. ద్వైపాక్షిక వాణిజ్యం వృద్ధి చెందుతున్న తీరుపై ఇరు పక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి. వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్న అంగీకారానికి వచ్చాయి. 2021-22లో

ద్వైపాక్షిక వాణిజ్యం 17 బిలియన్ డాలర్లకు చేరింది.

4. ఐక్యరాజ్యసమితి (UN), బ్రిక్స్ (BRICS), ఐబీఎస్ఏ (IBSA), ఐవోఆర్ఏ (IORA)తో పాటు వివిధ వేదికల్లో, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాల్లోనూ సహకరించుకునే విషయంపై ఇరు దేశాలు తమ అభిప్రాయాలను ఇచ్చిపుచ్చుకున్నాయి. రాబోయే జీ20కి భారత్ అధ్యక్షత వహించేందుకు తమ మద్దతు ఉంటుందని దక్షిణాఫ్రికా పక్షం హామీ ఇవ్వగా 2023లో బ్రిక్స్ కూటమికి దక్షిణాఫ్రికా అధ్యక్షత వహించేందుకు తమ తోడ్పాటు ఉంటుందని భారత్ హామీ ఇచ్చింది. ఉక్రెయిన్‌లో పరిస్థితులతో పాటు ప్రాంతీయ అంశాలు, అంతర్జాతీయ పరిణామాలు, రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఇమిడి ఉన్న వివిధ అంశాలను ఇరు పక్షాలు చర్చించాయి.

5. ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేలా జాయింట్ కమిషన్ అలాగే వివిధ సంయుక్త వర్కింగ్ గ్రూప్‌లు వంటి సంస్థాగత వ్యవస్థలు తరచుగా సమావేశం కావడం, అత్యున్నత స్థాయిలో చర్చలు జరపడం వంటివి కొనసాగించాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. అంతర్జాతీయ సౌర కూటమి అలాగే విపత్తులను తట్టుకునే మౌలికసదుపాయాల కల్పనకు సంబంధించిన కూటమిలో చేరాలంటూ దక్షిణాఫ్రికాను భారత్ మరోసారి ఆహ్వానించింది.

6. స్నేహపూర్వక ఇంకా సుహృద్భావ వాతావరణంలో ఈ చర్చలు జరిగాయి. ఇరు పక్షాలకు అనుకూలమైన తేదీల్లో తదుపరి విడత సంప్రదింపులను ప్రిటోరియాలో నిర్వహించాలని రెండు పక్షాలు నిర్ణయించాయి.

**న్యూఢిల్లీ**
**ఆగస్ట్ 03, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.